పెట్రోల్ బంకులో ఉద్యోగాలకు 21న రాతపరీక్ష

ప్రజాశక్తి - సీతంపేట

ఐటిడిఎ ఆధ్వర్యంలో పాలకొండలో కొత్తగా ప్రారంభించనున్న హెచ్‌పి పెట్రోల్ బంకులో సూపర్ వైజర్, పంపు బాయ్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకొన్న గిరిజన అభ్యర్థులకు ఈనెల 21న ఉదయం 10.30 గంటలకు స్థానిక ఐటిడిఎలో రాతపరీక్ష నిర్వహిస్తున్నట్లు ఐటిడిఎ పిఒ కల్పనాకుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీతంపేట, పాలకొండ, భామిని, వీరఘట్టం, బూర్జ, హిరమండలం, కొత్తూరు, ఎల్ఎన్ పేట, మందస, మెలియపుట్టి, పాతపట్నం, సారవకోట మండలాల నుండి దరఖాస్తు చేసుకొన్న గిరిజన అభ్యర్థులు రాతపరీక్షకు హాజరుకావాలని కోరారు. దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థుల్లో 21 ఏళ్లు నిండనివారు, 35 ఏళ్లు పైబడినవారు, ఇంటర్మీడియట్ పాస్ కానీ వారు ఈ రాతపరీక్షకు అనర్హులని తెలిపారు.

అంగన్‌వాడీల ఆగ్రహం

• భారీ ర్యాలీ • ఆర్‌డిఒ కార్యాలయాల వద్ద ధర్నాలు • అండగా నిలుస్తాం : ప్రజాసంఘాలు

ప్రజాశక్తి -పార్వతీపురంరూరల్

ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె రోజురోజు ఉధృతమవుతోంది. ప్రభుత్వ మొండివైఖరిని నిరసిస్తూ ఆందోళనలు మిన్నంటుతున్నాయి. సోమవారంనాటికి సమ్మె ఏడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు ఆర్‌డిఒ కేంద్రాల్లో భారీ ర్యాలీలు నిర్వహించి కార్యాలయాల వద్ద పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. ఇందులో భాగంగా పార్వతీపురంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గంట జ్యోతిలక్ష్మి ఆధ్వర్యాన పార్వతీపురం ప్రాజెక్టు నాయకులు సాలూరు గౌరీమణి, మర్రాపు అలివేలు, కొమరాడ ప్రాజెక్టు నాయకులు గౌరమ్మ, పాచిపెంట ప్రాజెక్టునాయకులు ప్రభావతి, బలిజిపేట ప్రాజెక్టు నాయకులు దాలమ్మ, సాలూరు ప్రాజెక్టు నాయకులు రాధ ఆధ్వర్యంలో సాలూరు, పాచిపెంట, మక్కువ, కొమరాడ, పార్వతీపురం, సీతానగరం, బలిజిపేట, గరుగుబిల్లి మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద ఎత్తున స్థానిక సుందరయ్య భవనం నుంచి నాలుగు రోడ్ల సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన వినతి అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు ధర్నాకు మద్దతుగా మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని,

పార్వతీపురం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద బైఠాయించిన అంగన్‌వాడీలు

సిఎం ఇచ్చిన హామీల ప్రకారం తెలంగాణా కంటే అదనంగా వెయ్యి రూపాయలువేతనం పెంచాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మురళీమోహనరావు, సిఐటియు నాయకులు జి.వెంకటరమణ, వి.ఇందిర, జ్యోతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల తలుపులు, తాళాలు బద్దలు కొట్టి లోపల ప్రవేశించడం సరైన పద్ధతి కాదని, తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఆందోళనను అణగదొక్కేం దుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు నిరసనగా సమ్మెలో ఉన్న అంగన్వాడీలకు అండగా నిలుస్తామని సంఘీభావం తెలిపారు. అనంతరం ఆర్‌డిఒ కె.హేమలతకు వినతి పత్రం అందజేశారు. దీనికి ఆమె స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి వినతి పత్రాన్ని ప్రభుత్వానికి పంపిస్తానని తెలిపారు. వీరి ఆందోళనకు ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు ఈశ్వరరావు, ఐద్వా నాయకులు రామలక్ష్మి, పట్టణ పౌర సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పాకల సన్యాసిరావు, సంచాన ఉమా, ప్రజా సంఘాల నాయకులు కొల్లి సాంబమూర్తి, గవర వెంకటరమణ. అధిక సంఖ్యలో అంగన్వాడీ వర్కర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలకొండ : స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు మహాధర్నా చేపట్టారు. తొలుత స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకూ భారీ నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించారు, అనంతరం ఆర్‌డిఒకు వినతిని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు మాట్లాడుతూ అంగన్వాడీల బెదిరింపులకు భయపడరని, వారికి ఒక చరిత్ర ఉందని ఈ విషయం రాష్ట్ర, ప్రభుత్వం గుర్తించాలని సూచించారు. ఉద్యమ ఉధృతం కాకముందే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి.సరళ కుమారి, ప్రాజెక్టు కార్యదర్శి ఎన్.హిమాప్రభ, జిల్లా కోశాధికారి బి.అమరవేణి, రెవెన్యూ డివిజన్ పరిధిలో గల వివిధ ఐసిడిఎస్ ప్రాజెక్టుల అధ్యక్ష కార్యదర్శులు ఎ.పార్వతి, ఎన్.దర్శమ్మ, టి.సత్యవతి, కె.కస్తూరి, జె.సరోజ, టి.కన్య, సబితా పట్నాయక్, గిరిజన సంఘం జిల్లా నాయకులు ఎం.తిరుపతిరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు, ఆటో వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ కాదా రాము, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మజ్జి వీరం నాయుడు తదితరులు మద్దతుగా పాల్గొన్నారు.

టిడిపి మద్దతు

సీతంపేట : అంగన్వాడీల సమ్మెకు టిడిపి నాయకులు సంఘీభావం తెలిపారు. అంగన్వాడీ ఉద్యోగులకు న్యాయపోరాటానికి అండగా ఉంటామని నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షులు, సీనియర్ నాయకులు బిడ్డిక దమయంతి నాయుడు, టిడిపి మండల అధ్యక్షులు సవరతోట ముఖలింగం, మాజీ ఎంపిపి సవర మాలయ్య, టిడిపి నాయకులు హిమరక ప్రసాదు మద్దతు తెలిపారు.

పార్వతీపురం : భారీ ర్యాలీగా ఆర్‌డిఒ కార్యాలయానికి వెళ్తున్న అంగన్‌వాడీలు

పాలకొండ : ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

లబ్ధిదారునికి ఆరోగ్య సురక్ష కార్డును అందజేస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

ఆరోగ్యశ్రీలో రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం

ప్రజాశక్తి - పార్వతీపురం

వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ అవగాహన, నూతన ఫీచర్స్‌తో విడుదల చేసిన ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తాడేపల్లి నుండి ప్రారంభించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్‌పి విక్రాంత్ పాటిల్, స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి హాజరయ్యారు. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం కింద పరిమితిని రూ.25 లక్షలకు పెంచామన్నారు. ఈ కార్యక్రమంలో 3257 చికిత్సలను 2309 ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో పొందవచ్చని చెప్పారు. హైదరాబాదు, చెన్నై, బెంగుళూరు వంటి ఇతర రాష్ట్రాల్లోని 136 కార్పొరేట్ ఆసుపత్రుల్లో సైతం వైద్యం పొందవచ్చని ఆయన చెప్పారు. ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీ పథకం గూర్చి తెలియజేయాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష జనవరి 1 నుంచి రెండవ దశ ప్రారంభమవుతుం దన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి మంగళవారం, శుక్రవారం వైద్య శిబిరాలు జరుగుతాయని, పట్టణ ప్రాంతాల్లో బుధవారం జరుగుతాయని చెప్పారు. వీటిపై సరైన పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సందర్భంగా కొత్త ఆరోగ్య శ్రీ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథరావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ బి.వాగ్దేవి, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయ అధికారి కొయ్యాన అప్పారావు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

సాలూరు : డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం కింద పొందే వైద్య చికిత్సల ఖర్చు పరిమితిని రూ.25లక్షలకు పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని సిఎం జగన్‌మోహన్ రెడ్డి కోరారు. సోమవారం సిఎం జగన్ మోహన్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వుల ఈశ్వరమ్మ, వైస్‌చైర్మన్లు జర్జాపు దీప్తి, వంగపండు అప్పలనాయుడు, కౌన్సిలర్లు పి.మధుసూధనరావు, పప్పల లక్ష్మణరావు, కమిషనర్ టి.జయరాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం కింద ఇంతవరకు అందిన వైద్య సేవలు, వాటికోసం ఖర్చు చేసిన నిధుల గురించి వివరించారు. రాష్ట్రంలోని పేదలందరికీ కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యం అందించడమే లక్ష్యంగా పరిమితిని రూ.25లక్షలకు పెంచినట్లు తెలిపారు. ఈ పథకం గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు.

26 నుంచి 'ఆడుదాం ఆంధ్రా'

ప్రజాశక్తి - పార్వతీపురం

ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ఈనెల 26 నుండి ప్రారంభమవుతాయని అదనపు కార్యదర్శి ముత్యాల రాజు తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ లతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈనెల 26 నుండి ఫిబ్రవరి 10 వరకు ఈ పోటీలు జరుగుతాయని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎస్ వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

నిధులిచ్చినా నిర్మాణాలు జాప్యమేనా?

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి

ప్రజాశక్తి - పార్వతీపురం రూరల్

ఇళ్ల నిర్మాణాలకు కోసంకేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేసినా రాష్ట్ర ప్రభుత్వం తీవ్రజాప్యం చేస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి విమర్శించారు. సోమవారం పట్టణానికి విచ్చేసిన ఆమె మండలంలోని అడ్డాపుశీలలో టిడ్కో ఇళ్లను పురందేశ్వరి పరిశీలించారు. టిడ్కో ఇళ్ల ప్రాంతంలో నిషేధిత ప్రాంతంగా బోర్డు ఉండడాన్ని చూసిన ఆమె వెంటనే అక్కడ ఉన్న హౌసింగ్ అధికారిని నిలదీశారు. మీ ఉద్దేశ్యం ఏమిటని, ఇలాంటి బోర్డులు ఇక్కడ ఏర్పాటు చేయడమేమిటని తీవ్ర స్వరంతో ప్రశ్నించారు. టిడ్కో ఇళ్లకు సొమ్ములు కట్టించుకుని లబ్ధిదారులకు ఇవ్వక, కనీసం ఇల్లు కట్టుకోవడానికి స్థలం కూడా ఇవ్వలేదని బాధితులు పురందేశ్వరికి ఫిర్యాదు చేశారు. పేదల పట్ల మీ నిర్వాకం ఇదా అంటూ వైసిపి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పంచాయతీల నిధులు దగ్గర నుంచి ఇసుక, లిక్కర్ మాఫియాపై కూడా పోరాడుతామన్నారు. కార్యకర్తల మనోభావాలు తెలుసుకోవడానికి పర్యటిస్తున్నామని, పార్టీని బలోపేతం చేయడంతో పాటు పార్టీ వైఖరిని ప్రజలకు వివరిస్తామని తెలిపారు. టిడ్కో ఇళ్లు 2018లో ప్రారంభించినా నేటికీ పూర్తి చేయలేక పోయారని, ప్రస్తుతం ఇళ్లు కూడా ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. కార్యక్రమంలో పార్వతీపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి సొండి సంజీవి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాస్, మాజీ ఎంపీ కొత్తపల్లి గీత, మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజు తదితరులు పాల్గొన్నారు.

23న ఆస్పత్రి స్క్రాప్ వేలం

ప్రజాశక్తి - సాలూరు

ఈనెల 23న స్థానిక ఏరియా ఆసుపత్రిలో స్క్రాప్ ఐరన్ వేలం వేయనున్నట్లు సూపరింటెండెంట్ ఎ.రత్నకుమారి తెలిపారు. ఈ వేలంపాటలో పాల్గొనదలచుకున్నవారు ఈనెల 19నుంచి 22 సాయంత్రం ఐదు గంటలలోగా రూ.500 చెల్లించి బిడ్ అప్లికేషన్ తీసుకోవచ్చునని చెప్పారు. ఈనెల 23న ఉదయం 11.30 గంటల వరకు బిడ్ అప్లికేషన్ సమర్పించవచ్చునని చెప్పారు. అప్లికేషన్‌తో పాటు రూ.5వేలు డిమాండ్ డ్రాఫ్ట్ జారీచేయాలని సూచించారు. ఏరియా ఆసుపత్రి డెవలప్మెంట్ సొసైటీ పేరిట డిడి తీసి సమర్పించాలని చెప్పారు. డిడి సొమ్ము తిరిగి వెనక్కి ఇవ్వబడదని తెలిపారు.

ఘనంగా ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభ

• నగరంలో విద్యార్థుల భారీ ర్యాలీ
• పాలకొండలో పీజీ సెంటర్ ఏర్పాటు చేయాలి
• ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్ డిమాండ్

ప్రజాశక్తి-పాలకొండ రూరల్

జిల్లాలో విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ 31వ జిల్లా మహాసభ సోమవారం స్థానిక శ్రీసాయి వాసవి తిరుమల కల్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సభ ప్రారంభ సూచికగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి.పండు ఎస్ఎఫ్ఐ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రతినిధుల సభ ప్రారంభమైంది. ముందుగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జికి ప్రతినిధులంతా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో రాష్ట్ర కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు విద్యావ్యవస్థ పట్ల చాలా నిర్లక్ష్యంగా ఉన్నారని, జిల్లాల విభజన పట్ల ఉన్న శ్రద్ధ జిల్లాలో విద్యాభివద్ధి పట్ల లేదని విమర్శించారు. పార్వతీపురం జిల్లా కేంద్రంలో యూనివర్సిటీ, పాలకొండలో పీజీ సెంటర్ లేకపోవడం చాలా అన్యాయమని, దీనివల్ల విద్యార్థులు పై చదువులకై ఇతర ప్రాంతాలకు వెళ్లలేక చదువులు డిగ్రీ తోనే ఆపివేసే పరిస్థితి ఉందని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులు ఎదురుకుంటున్న స్థానిక సమస్యలతో అనేక రకాల ఇబ్బందులకు గురౌతున్నారని, సంక్షేమ హాస్టళ్లలో తాగునీరు, మరుగుదొడ్లు, మౌళికసదుపాయాలు కల్పించకపోవడం చాలా అన్యాయమని అన్నారు. ఎన్ఇపి చట్టాన్ని మన రాష్ట్రంలో అమలు చేయడం చాలా అన్యాయమని, దీనివల్ల అనేక ప్రాథమిక పాఠశాలలు మూతపడ్డాయని అన్నారు. జిల్లాకేంద్రంలో బిఇడి, డైట్, ఇంజినీరింగ్, మెడికల్ కళాశాల లేకపోవడం చాలా అన్యాయమని, వెంటనే చిత్తశుద్ధితో పాలక ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి హరి మాట్లాడుతూ చలనం లేని ప్రభుత్వాలకు రాబోయే రోజుల్లో పోరాటాల ద్వారానే తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. మరో అతిథిగా విచ్చేసిన జన విజ్ఞాన వేదిక జిల్లా కన్వీనర్ మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు శాస్త్రీయమైన ఆలోచన దృక్పథాన్ని పెంచే విద్యాభివద్ధిని చేపట్టేంతవరకు ఉద్యమాలు మరింత ఉధతంగా చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.రాజశేఖర్, జిల్లా సహాయకార్యదర్శి గంగారాం, గౌరీ, రజిత, వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

మహాసభలో మాట్లాడుతున్న జెవివి జిల్లా కన్వీనర్ మహేష్

నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్

తోటపల్లి రిజర్వాయర్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని ప్రాజెక్టుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బంటు దాసు, నిర్వాసిత సంఘం నాయకులు సోమవారం జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బంటు దాసు మాట్లాడుతూ 15 ఏళ్ల నుంచి నిర్వాసితుల సమస్యలకు సరైన పరిష్కారం లేక ఏళ్ల తరబడి నానా అవస్థలు పడాల్సి వస్తుందన్నారు. ఇప్పటికే పిఆర్‌వలస, బట్లభద్ర, బిత్తరపాడు, నిమ్మలపాడు, కల్లికోట, దుగ్గి గ్రామాల నిర్వాసితులకు కేటాయించిన ఇళ్ల స్థలాల్లో నిర్మాణానికి గానూ ఎటువంటి బిల్లులందక మధ్యలోనే నిలిచి పోయాయని, ఇప్పటికే నిర్మాణం ప్రారంభించిన ఇళ్లకు బిల్లులు అందక పనులు మధ్యలో నిలిచిపోగా, సుమారు రెండు వేల ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాకుండానే మిగిలిపోయాయని తెలిపారు. ఇటీవల కాలంలో ప్రభుత్వం ప్రారంభించిన జగనన్న కాలనీలోని ఇళ్ల నిర్మాణానికి బిల్లులు సకాలంలో అందుతున్నా నిర్వాసితు గ్రామాల్లోని ఇళ్ల నిర్మాణానికి బిల్లులందకపోవడం విచారకరమని విమర్శించారు. అలాగే సుంకి, బాసంగి వంటి నిర్వాసిత గ్రామాల్లోని కనీస మౌలిక సదుపాయాల్లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కోటవానివలస నిర్వాసిత గ్రామానికి రోడ్డు మార్గం కూడా లేదన్నారు. ఇదే విషయంపై నిర్వాసిత సంఘం నాయకులు ఇప్పటికే అనేకసార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎటువంటి స్పందన లేదని ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి నిర్వాసిత సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో నిర్వాసితులంతా ఏకమై ఉద్యమాన్ని తీవ్రతరం చేసి తమ సమస్యల పరిష్కారానికై పోరాడాల్స ఉంటుందని హెచ్చరించారు. వినతిని అందజేసిన వారిలో నిర్వాసితుల సంఘం నాయకులు కె.రవీంద్ర, సదానందం, పిన్నింటి వెంకటరమణ పాల్గొన్నారు.

ఘనంగా రామ్మోహన్‌నాయుడు జన్మదిన వేడుకలు

సీతంపేట : శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షులు సవర తోట మొఖాలింగం అధ్యక్షతన స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ వేడుకలో టిడిపి హిమరక ప్రసాదరావు, సీనియర్ నాయకులు బిడ్డిక దమయంతినాయుడు, మాజీ ఎంపీపీ సవర మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి- పార్వతీపురం రూరల్

ఉపాధిహామీ చట్టంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని గ్రామీణ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ అధ్యక్షులు మండంగి హరినాథ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఫీల్డ్ అసిస్టెంట్లతో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం ప్రారంభ ముఖ్య ఉద్దేశ్యమైన గ్రామీణ పేదరిక నిర్మూలన, వలసల నివారణలో భాగంగా 17 ఏళ్ల నుంచి క్షేత్రస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న తాము ఈ ఉద్యోగాన్నే నమ్ముకొని బతుకుతున్నామని తెలిపారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రతి ఏటా రాష్ట్రాన్ని మొట్టమొదటి స్థానంలో ఉంచేందుకు ప్రధానంగా క్షేత్రస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లు నిరంతరం కృషిచేస్తున్న విషయాన్ని గుర్తించాలని అన్నారు. ప్రస్తుత మార్కెట్లో నిత్యావసర ధరలు పెరిగిన నేపథ్యంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం రూ 26వేలు చెల్లించాలని, 17ఏళ్ల సర్వీసును గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం గుర్తించిన పనులను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని, అనేక నియమ నిబంధనల వల్ల గ్రామ పంచాయితీ స్థాయిలో భౌగోళిక పరిస్థితులు, వనరుల దృష్ట్యా గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించి వాటిని చేసుకునే స్వేచ్ఛ గ్రామ సభలకు లేనందున పేదరిక నిర్మూలన, వలస వేతనదారులకు పని కల్పించడంలో తగిన న్యాయం చేయలేకపోతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు మ్యాండేస్ రాక టార్గెట్ రీచ్ కాలేకపోతున్నారు. అందువల్ల ప్రమోట్ చేసే గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేసి అందరినీ ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలని కోరారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.మన్మధరావు మాట్లాడుతూ మ్యాండే లక్ష్య విధానం రద్దు చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, మున్సిపాలిటీ పరిధిలోకి విలీనమైన గ్రామ పంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపించాలని కోరారు. అర్హత, అనుభవం కలిగిన ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, వీరికి మండల స్థాయిలో బదిలీ సౌకర్యం కల్పించాలని కోరారు.

పట్టణంలో ర్యాలీ చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు

గ్రీన్ అంబాసిడర్ల ధర్నా

బకాయిలు చెల్లించాలని డిమాండ్

ప్రజాశక్తి - పార్వతీపురం

తమకు ఏడాది బకాయిపడ్డ వేతనాలు చెల్లించాలని జిల్లాలో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక కలెక్టరేట్ వద్ద సిఐటియు జిల్లా కోశాధికారి జి.ఃవెంకటరమణ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా గ్రీన్ అంబాసిడర్లు మాట్లాడుతూ గ్రామాల్లో చెత్త సేకరణ, కాలువల్లో పూడికతీత, బ్లీచింగ్, దోమల మందు పిచికారీ వంటి పనులు చేస్తూ, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న తమకు ప్రభుత్వం ఏడాదిగా జీతాలు చెల్లించలేదన్నారు. తామంతా దళిత, గిరిజన కుటుంబాలకు చెందిన నిరుపేదలమని, తమకు ఎటువంటి జీవనోపాధుల్లేవని, ఇతర పనులకు వెళ్లడానికి వీలు కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో మమ్మల్ని పంచాయతీలకు అప్పగించడంతో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు మాకు జీతాలు చెల్లించడం లేదని వాపోయారు. ఇలా అయితే మా కుటుంబాలను ఎలా పోషించగలమని, కనీసం పండుగ పూట కూడా తమ కుటుంబాలను పస్తులతో ఉంచాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కలెక్టర్, సంబంధిత జిల్లా అధికారులు స్పందించి తమ సమస్యలను తక్షణమే పరిష్కరించి, మా కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. అనంతరం కలెక్టర్‌కు వినతిని అందజేశారు. కార్యక్రమంలో సీతానగరం మండల సిఐటియు నాయకులు జి.వెంకటరమణ, గ్రీన్ అంబాసిడర్ల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జలుమూరు గౌరి, ఆరిక సురేష్, కందుకూరు రాము, పెంకి తిరుపతి, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న గ్రీన్ అంబాసిడర్లు

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

కలెక్టరేట్ వద్ద మున్సిపల్ ఉపాధ్యాయులు ధర్నా

ప్రజాశక్తి - కలెక్టరేట్

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ ఉపాధ్యాయులు సోమవారం స్థానిక కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ఈ ధర్నానుద్దేశించి యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టి.రమేష్, ఎస్.మురళీమోహనరావు మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులకు జిపిఎఫ్ ఖాతాలను తెరవాలని, ఖాళీ పోస్టులకు తక్షణమే ఉద్యోగోన్నతులు ఇవ్వాలని, అన్ని పోస్టులను అప్ గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మున్సిపల్ ఉపాధ్యాయులకు సాధారణ బదిలీలు చేపట్టాలని, మెడికల్ బిల్లులు కొత్త డిడిఒ ద్వారా పంపించడానికి అనుమతించాలని కోరారు. అన్ని పాఠశాలలో బోధనేతర సిబ్బందిని నియమించాలని, అద్దె భవనాల్లో ఉన్న పాత పాఠశాలలో అద్దెను, అన్ని పాఠశాల కరెంటు బిల్లులను విద్యాశాఖ ద్వారా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఇపిఎఫ్ జిల్లా కార్యదర్శిలు కె.భాస్కరరావు, కె.మురళి, ఎన్ శ్రీనివాసరావు, యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

సాబ్జీకి చిత్రపటం వద్ద నివాళ్లు అర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు

షేక్ సాబ్జీ మృతికి యుటిఎఫ్ సంతాపం

ప్రజాశక్తి - భామిని

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎమ్మెల్సీ షేక్ సాబ్జీకు యుటిఎఫ్ నాయకులు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈ.తిరుపతిరావు, కె.ప్రసాద్ మాట్లాడుతూ సాబ్జీ తన 32ఏళ్ల ఉపాధ్యాయ వృత్తిలో ఉపాధ్యాయ ఉద్యమం కోసం, ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలు పరిష్కారంలో కీలకపాత్ర వహించారన్నారు. ఉపాధ్యాయుల హక్కుల కోసం అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు పంటల తిరుపతిరావు, కోశాధికారి బి.మహేష్, జిల్లా కౌన్సులర్లు కె.క్రాంతికుమార్, పి.ఉడతాచిన్, బాలదుర్గాప్రసాద్, వెంకటరమణ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన లావణ్య

ప్రజాశక్తి - కురుపాం

లోకేష్‌కు బోకెను అందజేస్తున్న లావణ్య

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో అనకాపల్లి వద్ద సోమవారం స్థానిక టిడిపి నాయకులు పువ్వల లావణ్య మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని దీర్ఘకాలిక సమస్యలు గూర్చి వివరించానని, అలాగే టిడిపి పార్టీ పెట్టి నియోజకవర్గంలో ఒకేసారి గెలవడం జరిగిందని మిగతా కాలంలో ఎందుకు ఓడిపోతున్నామో విపులంగా చర్చించానని తెలిపారు. నియోజకవర్గంలో గిరిజనులు పార్టీకి ఎందుకు దూరంగా ఉంటున్నారో వివరించి అందర్నీ కలుపుకొని ఏ విధంగా వెళ్తే పార్టీ బలోపేతమై 2024లో గెలవడం జరుగుతుందో వివరించానని తెలిపారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు.

సిపిఎస్ రద్దుచేయాలి

ప్రజాశక్తి - పాలకొండ

సిపిఎస్ విధానం రద్దు చేసి ఒపిఎస్ అమలుచేయాలని, జిపిఎస్ విధానం అంటూ ఉద్యోగులను ప్రభుత్వం మోసగించడం సరికాదని పిఆర్‌టియు పాలకొండ మండల శాఖ అధ్యక్షులు హేమణి కుమార్ అన్నారు. మండలంలోని ఉన్నత పాఠశాలను రాష్ట్ర, జిల్లా బాధ్యులు సందర్శించి పలు సమస్యలు సేకరించారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అమరాపు సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షులు వాలేటి తవిటి నాయుడు, ప్రధాన కార్యదర్శి కాగాన విజయ్, రాష్ట్ర కార్యదర్శి జక్కు రామినాయుడు సమావేశంలో మాట్లాడారు. జిపిఎస్‌ను ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకొనేది లేదని, ఉపాధ్యాయులకు రావాల్సిన అన్ని బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని, కాంట్రాక్టు ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని కోరారు. కార్యక్రమంలో పి.నందయ్య, పాడి రామకష్ణ, ఆర్.శ్రీకాంత్, జి.తిరుపతిరావు, వి.త్రినాథరావు, టి.సీతారామరాజు, టి.హరికష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రాకు 2968 మంది నమోదు

ప్రజాశక్తి - గరుగుబిల్లి

ఆడుదాం - ఆంధ్ర ఆటల పోటీలకు సంబంధించి మండల పరిధిలోని ఆయా గ్రామ సచివాలయాల పరిధిలో 2968 మంది క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకున్నారని ఎంపిడిఒ జి.పైడితల్లి తెలిపారు. సోమవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఇప్పటికే ఈ పోటీలకు అవసరమైన క్రీడా సామాగ్రిని పంపిణీ చేశామన్నారు. అదే విధంగా ఆటల పోటీలకు సంబంధించి మైదానాలను సిద్ధం చేయాలన్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులకు తెలియజేశామన్నారు.

పాఠశాలకు మైక్‌ను అందజేసిన ఉపాధ్యాయురాలు జయమణి

పాఠశాలకు సామగ్రి అందజేత

ప్రజాశక్తి-పాలకొండ

స్థానిక హడ్కో కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు జె.జయమణి పాఠశాలకు అవసరమైన సౌండ్ సిస్టంను తన సొంత నిధులతో సమకూర్చారు. ఈ మేరకు సోమవారం ప్రధానోపాధ్యాయులు ఎం.రామలక్ష్మి చేతుల మీదుగా పాఠశాలకు అందించారు. ఈమెను ఎంఇఒ పి.కృష్ణమూర్తి, సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా ఈమె గతంలో కూడా చేసిన సేవలను కొనియాడారు.

టిడిపి మాజీ కన్వీనర్ రాజు మృతి

కురుపాం : మండల తెలుగు దేశం పార్టీ మాజీ కన్వీనర్, స్థానిక సిహెచ్‌సి కమిటీ మాజీ చైర్మన్, అరకు పార్లమెంట్ ఎస్‌సి సెల్ అధికార ప్రతినిధి బండి రాజు సోమవారం సాయంత్రం మృతి చెందారు. గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు.

సకాలంలో వినతులు పరిష్కారం : జెసి

ప్రజాశక్తి - పార్వతీపురం

జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన వినతులను సకాలంలో పరిష్కరించాలని జాయింటు కలెక్టరు ఆర్.గోవిందరావు తెలిపారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జెసితో పాటు డిఆర్‌ఒ జె.వెంకటరావు, కెఆర్‌సిసి డిప్యూటీ కలెక్టరు కేశవనాయుడుతో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన వినతుల పరిష్కారానికై సంబంధిత అధికారులతో మాట్లాడి సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజలు సామాజిక, వ్యక్తిగత అంశాలపై 200 అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్నిశాఖల జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం పార్వతీపురం మండలం చలమవలసకు చెందిన సంబాన స్వామినాయుడుకు రూ.3,500 విలువచేసే వినికిడి యంత్రాన్ని జెసి అందజేశారు. స్వీకరించిన వినతుల్లో కొన్ని....

కురుపాం మండలం బల్లేరుగూడకు బిటి రోడ్డు మంజూరు చేయాలని బిడ్డిక చందు దరఖాస్తు అందజేశారు. పార్వతీపురం మండలం వెలుగవలసలోనే రేషన్ సరుకులు ఇవ్వాలని ఆ గ్రామ సర్పంచ్ ఎం.దాలమ్మ, గ్రామస్తులు అర్జీ అందజేశారు. అలాగే చినబొండపల్లి గ్రామపంచాయతీ రోడ్డుపై ఉన్న మొట్లును తొలగించాలని ఆర్.సూర్యనారాయణ దరఖాస్తు అందజేశారు. లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన ఇ.నాగభూషణరావు సర్వేనెంబర్ 384-2కె లో 98 సెంట్లు భూమి కలదని, ప్రభుత్వ రికార్డుల్లో వేరే వారు పేర్లు చూపిస్తుందని, తగు విచారణ జరిపించి తమ భూములు మా పేరున ఆన్లైన్ చేయించాలని వినతి పత్రం సమర్పించారు. కొత్తవలస గ్రామానికి చెందిన గెడ్డపు సీతారత్నం జగనన్న గృహ నిర్మాణం పథకం ద్వారా ఇంటి స్థలం మంజూరు చేయాలని కోరారు. పాలకొండ పట్టణానికి చెందిన వి.తవిటమ్మ బుక్కురులో సర్వే నంబర్ 274-1,274-2,274-3 భూమి కలదని, 2001లో కొనుగోలు చేశామని, పాలకొండ మొబైల్ మేజిస్ట్రేట్ పంచనామాలో భూమి వేరొకరి పేరున ఉందని నివేదిక సమర్పించారని, విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు. పట్టణానికి చెందిన పి.పవన్ డిగ్రీ పూర్తి చేసి ఉన్నానని, వికలాంగులు కోటాలో జాబ్ ఇప్పించాలని కోరారు. సాలూరు మండలం కుద్దాడవలసకు చెందిన చల్ల జోగారావు పిటిజి లోన్ మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. గరుగుబిల్లి మండలం రావివలసలో పనిచేసిన అప్పటి ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ చేసిన తప్పిదాల వల్ల రూ.లక్షా96,232 రికవరీ చేయవలసిందిగా బి.అప్పుడు వినతి పత్రం సమర్పించారు.

ఐటిడిఎలో గ్రీవెన్స్

సీతంపేట : స్థానిక ఐటిడిఎలో నిర్వహించిన స్పందన కార్యక్రమం ట్రైబల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ సింహాచలం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బర్న సీతంపేట చెందిన బిడ్డిక కుమార్ భూమి పట్ట మంజూరు చేయాలని విన్నవించారు. మానాపురం చెందిన రేఖ కుట్టుమిషన్ ఇప్పించాలని, డెప్పువలసకు చెందిన సుధారాణి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరారు. టిటుకపాయిగూడ, బెన్నులో కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని కోరారు. జంపర్ కోటకు చెందిన సుజాత ఆయా పోస్టు మంజూరు చేయాలని కోరారు. జగత్ పల్లికి చెందిన మల్లేష్ నాటుకోళ్ల షెడ్ మంజూరుకు చేయాలని, సవరగొయిదికి చెందిన గంగారావు సీతంపేట ఏరియా ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డ్ పోస్ట్ ఇప్పించాలని కోరారు. బెన్నడు గూడుకు చెందిన శ్రీరాములు తమ గ్రామానికి సిసి రోడ్డు మంజూరు చేయాలని కోరారు. దిగువ నేల బొంతుకు చెందిన భారతి అంగన్వాడీ భవనం మంజూరు చేయాలని కోరారు. స్పందన కార్యక్రమంలో పిఎఒ హరికృష్ణ, సిడిపిఒ రంగలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్ఒ విజయపార్వతి, డిప్యూటీ డిఇఒ లిల్లీరాణి, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వినతులను స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ గోవిందరావు

సమగ్ర శిక్ష ఉద్యోగులకు విరాళం

ప్రజాశక్తి - సాలూరు

మండలంలోని సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఐదు నెలలుగా జీతాలందక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో వారికి మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు రూ.లక్షా 14,322 విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని ఎంఇఒ రాజ్‌కుమార్ చేతుల మీదుగా ఉపాధ్యాయులు ఈ మొత్తాన్ని అందజేశారు. ఐదునెలలుగా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు జీతాలందకపోవడంతో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని తెలుసుకుని ఆర్థిక సహాయం చేయాలని ఉపాధ్యాయులు నిర్ణయించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఎ.సీతయ్య, ప్రధాన కార్యదర్శి ఎ.గణేష్, ఎపిటిఎఫ్ నాయకులు ఎ.చంద్రశేఖర్, ఎ.సన్యాసిరావు మొత్తాన్ని అందించారు.

సాలూరులో సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఆర్థికసాయాన్ని అందజేస్తున్న ఉపాధ్యాయులు

షేక్ సాబ్జీకి నివాళి

రోడ్డు ప్రమాదంలో మరణించిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీకి మండలంలోని ఉపాధ్యాయులు సోమవారం ఘనంగా నివాళులర్పించారు. సాబ్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయుల సమస్యలతో పాటు పేదల కోసం అనునిత్యం పోరాడిన నాయకుడు సాబ్జీ అని, ఆయన మరణం ఉద్యమాలకు తీరనిలోటని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఎ.సీతయ్య, ప్రధాన కార్యదర్శి ఎ.గణేష్, జిల్లా నాయకులు రాజమణి, సింహాచలం, జగదీష్, ఎపిటిఎఫ్ నాయకులు ఎ.చంద్రశేఖర్, ఎ.సన్యాసిరావు పాల్గొన్నారు.

సమగ్రశిక్ష ఉద్యోగులు పెన్ డౌన్

కురుపాం : విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్షలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను తక్షణమే రెగ్యులర్ చేయాలని స్థానిక ఎంఇఒ కార్యాలయంలో 15మంది ఉద్యోగులు సోమవారం పెన్డౌన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సమగ్రశిక్షలో పనిచేస్తున్న 25 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన జీవోను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపడుతున్నామని తెలిపారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకూ కాంట్రాక్ట్ ఉద్యోగులు విధులు బహిష్కరించి ప్రభుత్వంపై ఆందోళనలు చేపడతామన్నారు. కార్యక్రమంలో ఎంఐఎస్ కో-ఆర్డినేటర్లు, ఎల్‌డిఎ, సిఆర్‌పిలు, ఐఇఆర్‌పిఎస్‌లు, మెసెంజర్ తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ సంఘీభావం

గుమ్మలక్ష్మీపురం : గత కొంతకాలంగా జీతాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మండల రిసోర్స్ కేంద్రం సిబ్బందికి యుటిఎఫ్ నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండలం అధ్యక్షులు పత్తిక శంకర్ రావు మాట్లాడుతూ ఎమ్మార్సీ ఉద్యోగులకు గతంలోనూ యుటి ఎఫ్ మద్దతు తెలిపిందని, ఇప్పుడు కూడా మద్దతు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈనెల 16 నుండి 19 వరకు తాము పెన్డౌన్ చేస్తామని, అలాగే 20 నుండి సమ్మెలో పూర్తిస్థాయిలో పాల్గొంటామని సిఆర్పి సంఘ నాయకులు కాంతారావు, చిరంజీవి, సింహాచలం, చిట్టిబాబు, విజయకుమార్, తదితరులు ప్రకటించారు.

ఉద్యమంలో భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి - పాచిపెంట

అసమానతల్లేని అభివృద్ధి కోసం జరుగుతున్న ఉద్యమంలో భాగస్వాములు కావాలని డివైఎఫ్ఐ ప్రతినిధి ఎస్.మురళి తెలిపారు. ఈ మేరకు సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మూతపడిన సాలూరు జీగిరాం జ్యూట్ మిల్లు, సీతానగరం లచ్చయ్యపేట షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించాలని కోరారు. ఈ పరిశ్రమలు మూతపడడంతో ఉపాధి లేక పనుల కోసం కార్మికులు ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ రెండు మిల్లులో సుమారు 5వేలమందికి ఉపాధి ఉండేదని ఇటువంటి పరిస్థితుల్లో మూసి ఉన్న పరిశ్రమలను తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించాలని అధికారులకు, ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. అలాగే సమస్యలపై పోరాటం చేస్తున్న అంగన్వాడీల, ఆశా వర్కర్ల పైన రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతోందని రాష్ట్ర ప్రభుత్వం నియంత పాలన మానుకోవాలని అన్నారు. ఇప్పటికైనా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, జిల్లా అభివద్ధి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని, పెంచిన నిత్యాసర ధరలు తగ్గించి ప్రజలపై భారాల ఆపాలని కోరారు. పై సమస్యలు పరిష్కారంచే భవిష్యత్ పోరాటాలకు ప్రజలంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు చింత పోలిరాజు పాల్గొన్నారు.

ప్రకృతి కూరగాయల స్టాల్‌ను ప్రారంభిస్తున్న ఎంపిపి వెంకటరమణనాయుడు

ప్రకృతి కూరగాయలు మేలు : ఎంపిపి

ప్రజాశక్తి - వీరఘట్టం

ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే కూరగాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందని ఎంపిపి ధమలపాటి వెంకటరమణనాయుడు ప్రజలకు సూచించారు. సోమవారం స్థానిక మండలం పరిషత్ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయం పండించే కూరగాయలు స్టాళ్లను ప్రారంభించారు. రసాయన ఎరువుల ద్వారా పండించే కూరగాయల కంటే ప్రకృతి వ్యవసాయంతో పండించే కూరగాయలు కొనుగోలు చేసి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో స్టాల్స్ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన వారికి ఇంటికి వచ్చి కూరగాయలు విక్రయాలు జరిపే సిబ్బంది కూడా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వై.వెంకటరమణ, సీనియర్ సహాయకులు ఎం.నాగభూషణరావు, జూనియర్ సహాయకులు ఎస్.సూర్యనారాయణ, మండల యాంకర్ మారుతి సింహాచలం, ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజనులకు ప్రభుత్వం చేసిందేమీ లేదు

ప్రజాశక్తి - కలెక్టరేట్

ఎపి ప్రభుత్వం గిరిజనుల కోసం ప్రత్యేకంగా ఏమీ చేయలేదని పలువురు గిరిజన సంఘాల నాయకులు అన్నారు. ఈ మేరకు స్థానిక గిరిజన సామాజిక భవనంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో గిరిజన సంక్షేమ సంఘం, గిరిజన ఐక్య వేదిక, గిరిజన అభ్యుదయ సంఘం, గిరిజన విద్యార్థి సంఘం, గిరిజన నిరుద్యోగ సంక్షేమ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీసం ఐటిడిఎ పాలక వర్గ సమావేశాలు కూడా జరపలేదని విమర్శించారు. గత నాలుగున్నరేళ్లుగా రెగ్యులర్ డీడీ, డిప్యుటీ డిఎంహెచ్ఒ నియామకం జరలేదని, అలాంటప్పుడు గిరిజనులకు మెరుగైన విద్య, వైద్యం ఎలా అందుతుందని ప్రశ్నించారు. తక్షణమే ఆ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కనీసం పిఒ ఆధ్వర్యంలో ఐటిడిఎలో స్పందనలేదని, ఇదేం? పాలన అని సిఎం జగన్మోహన్‌రెడ్డిని ప్రశ్నించారు. ఇలా అనేక గిరిజన సమస్యలను పరిష్కరించాలని భవిష్యత్తులో ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక ద్వారా పోరాటం చేస్తామని తెలిపారు. ఈమేరకు ఈనెల 22న సమావేశం జరిపి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించి పోరాటాలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పాలక రంజిత్ కుమార్, తాడంగి సాయిబాబు, ఆరిక ప్రభాకరావు, బిడ్డిక తమ్మయ్య, పల్ల సురేష్, ఆరిక చంద్రశేఖర్, చెల్లూరి సీతారాం, జట్ల బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

యువగళం ముగింపు సభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - వీరఘట్టం

విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలుపల్లిలో ఈనెల 20న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళం ముగింపు సభకు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని టిడిపి రాష్ట్ర పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాసు, నియోజకవర్గ బాధ్యులు నిమ్మక జయకృష్ణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలోని ఎం.రాజపురంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలం నుంచి ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి కార్యకర్తలను సభకు తీసుకురావాలని సూచించారు.

పార్వతీపురం రూరల్ : ఈనెల 20న పోలిపల్లిలో టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం ముగింపు కార్యక్రమానికి నియోజకవర్గం నుండి అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని టిడిపి ఉత్తరాంధ్ర యువగళం ఇన్చార్జి బోళ్ల వెంకటరామయ్య కోరారు. సోమవారం కృష్ణపల్లిలో మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులను కలిసి కార్యక్రమం గురించి వివరించి కార్యక్రమానికి పెద్ద ఎత్తున జన సమీకరణ చేయాలని కోరారు.

నిరుద్యోగులందరికీ కాంట్రాక్టు ఉద్యోగాలు కల్పించాలి

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

జిల్లాలోని నిరుద్యోగులకు కాంట్రాక్ట్ ఉద్యోగాలు కల్పించాలి, స్త్రీ శిశు సంరక్షణ శాఖలో ఉన్న మిషన్ వాత్సల్య స్కీములో జిల్లాలో నిరుద్యోగులకు భర్తీ చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవ, కార్యవర్గ సభ్యులు జి.సూరయ్య డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో సోమవారం కలెక్టరేట్‌లో గల స్త్రీ, శిశు సంరక్షణ జిల్లా శాఖలో ఉన్న మిషన్ వాత్సల్య స్కీములో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కలెక్టరేట్లో డిఆర్ఒకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ, శిశు సంరక్షణ శాఖలో మిషన్ వాత్సల్య స్కీములో కాంట్రాక్ట్ పోస్టులను ఇతర జిల్లాలకు చెందిన నిరుద్యోగ అభ్యర్థులకు ఇచ్చే ప్రయత్నం జరుగుతున్నందున మన జిల్లాలో ఉన్న నిరుద్యోగులు నిరుత్సాహంగా ఉన్నారన్నారు. కావున మిషన్ వాత్సల్య స్కీంలో ఖాళీగా ఉన్న పోస్టులను ఈ జిల్లా నిరుద్యోగులకే ఇవ్వాలని కోరారు.

మహిళకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న మహిళకు స్థానిక హెల్పింగ్ హ్యాండ్ సంస్థ సభ్యులు సోమవారం ఆమె ఇంటికి వెళ్లి ధైర్యం చెప్పి కొంత ఆర్థిక సాయం, పండ్లు పంపిణీ చేశారు. సర్పంచ్ బి.గౌరీ శంకర్రావు ఆధ్వర్యంలో వైస్‌ఎంపిపి నిమ్మక శేఖర్, వైస్ సర్పంచ్ కిషోర్, మాజీ సర్పంచ్ ప్రేమానంద్, వర్తక, వైశ్య సంఘం అధ్యక్షులు విష్ణుప్రసాద్, హరి ప్రసాద్, తెలగ సంఘం నాయకులు జగదీష్, మాజీ ఉపసర్పంచ్ మురళి, హెల్పింగ్ హాండ్స్ కీలక సభ్యులు వినోద్ దొరబాబు, హరిప్రసాద్ తదితర సభ్యులంతా ఆ మహిళకు ధైర్యం చెప్పి ఆర్థిక సహాయాన్ని అందించారు.

సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగారావు

పెదంకలాంలో జగనే మా నమ్మకం

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని పెదంకలాం గ్రామ సచివాలయ పరిధిలో జగనే రాష్ట్రాన్ని ఎందుకు కావాలి అనే కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాల అమలు చేసి, అర్హులైన ప్రతి పేదవానికి పథకం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. రాబోయే తరానికి జగనే ఒక నమ్మకంగా నిలిచారని, ఇది పేదల ప్రభుత్వమని, అన్ని పథకాలు అమలు కావాలన్నా జగనే మళ్లీ సిఎం చేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి బి.రమణమ్మ, జెడ్‌పిటిసి ఎం.బాబ్జీ, ఎంపిడిఒ ఎంఎల్ ప్రసాద్, ఇఒపిఆర్‌డి కెకె వర్మ, సర్పంచ్ బలగ శ్రీనివాసరావు, మండల వైసిపి అధ్యక్షులు బి.చిట్టిరాజు, కష్ణయ్యపురం, సుమిత్రాపురం సర్పంచులు, వైసిపి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవుడిబందను కాపాడండి

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

జిల్లా కేంద్రంలో కబ్జాకు గురవుతున్న దేవుడి బందను కాపాడాలని ఉత్తరాంధ్ర చెరువులు పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు, మండల అధ్యక్షులు బలగా శంకరరావు కోరారు. సోమవారం జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు కలిసి మున్సిపాలిటీలో చెరువులు కబ్జాలపై వినతిపత్రం అందజేస్తూ చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం మున్సిపాలిటీలోని దేవుడి బంద, నెల్లిచెరువు, లక్ష్మి నాయుడు చెరువు, కోదువానిబంద, లంకెల చెరువు తదితరవి కబ్జాకు గురవుతున్నాయన్నారు. ముఖ్యంగా గత కొన్ని రోజులుగా దేవుడిబంద, నెల్లిచెరువులో కట్టడాలు ప్రారంభమయ్యాయన్నారు. ఆయా చెరువుల్లో పట్టాలు, భూ హక్కులు ఎలా వస్తున్నాయో దర్యాప్తు జరపాలన్నారు. వీటిలో రెవెన్యూ అధికారుల హస్తముందేమో నిగ్గు తేల్చాలని, పక్కన ఉన్న సర్వే నెంబర్లు చెరువు స్థలాలకు వేసి మాయ చేస్తున్నట్టు ఆరోపించారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదు చేయనున్నామన్నారు. కళ్లముందే కోట్లాది రూపాయలు విలువైన ప్రభుత్వ చెరువులు కబ్జాకు గురవుతుంటే సంబంధిత మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్, సచివాలయ అధికారులు సిబ్బంది ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తక్షణమే దీనిపై తగు చర్య తీసుకొని చెరువులను రక్షించాలన్నారు. స్పందించిన జాయింట్ కలెక్టర్ ఆర్డీవోకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

దంత పరీక్షలు చేస్తున్న వైద్యురాలు

పెన్షనర్ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - కురుపాం

ఆలిండియా పెన్షనర్స్ డే సందర్భంగా సోమవారం స్థానిక విశ్రాంతి ఉద్యోగుల కార్యాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల ఆధ్వర్యంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి, వరుణ్ డెంటల్ కేర్ వారితో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కురుపాం తాలూకా పెన్షనర్ల అధ్యక్షులు టి.పాండురంగారావు మాట్లాడుతూ 75 వసంతాలు 10 మంది పెన్నార్లకు సత్కరించామని ఈ వైద్య శిబిరంలో 65 మంది కి కంటి, పంటి సమస్యలు ఉన్నవారికి గుర్తించే మందులు పంపిణీ చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో పెన్షనర్ యూనియన్ నాయకులు టివిఎస్ఎస్ సోమయాజులు, జామి రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

యువకుడు ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - కురుపాం


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నరేష్

ప్రేమించిన అమ్మాయి మోసగించిందని, వేరే వ్యక్తితో పెళ్లికి సిద్ధమైందన్న బాధతో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం మండలంలో చేటు చేసుకుంది. పోలీసుల అందించిన వివరాలు ప్రకార కురుపాం మండలం ధర్మలక్ష్మీపురానికి చెందిన కూరంగి నరేష్ (30) ఇదే మండలంలోని ఓ గ్రామానికి చెందిన అమ్మాయిని ప్రేమించాడు. అయితే ఇప్పుడు ఆమె వేరే వ్యక్తిని పెళ్లి చేసుకోవడానికి సిద్ధపడడంతో మోసగించిందన్న బాధలో బ్లేడుతో చేతిని కోసుకున్నాడు. వెంటనే స్థానికులు గమనించి 108కు సమాచారం అందించి, కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. యువకుడి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

తేనెటీగల దాడిలో రైతుకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - కురుపాం

తేనెటీగల దాడిలో గిరిజన రైతుకు తీవ్ర గాయాలైన సంఘటన మండలంలో కిచ్చాడ పంచాయతీ పట్టాయిదొరవలసలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు అందించిన వివరాల ప్రకారం యజ్జు కామేశ్వరరావు (58) పొలం పనులకు వెళ్లిన నేపథ్యంలో తేనే టీగల దాడి చేయడంతో తీవ్ర అస్వస్థకు గురయ్యాడు. వెంటనే కుటుంబ సభ్యులు స్థానిక సిహెచ్‌సికి తరలించారు. అక్కడ వైద్య సిబ్బంది చికిత్స అందిస్తున్నట్టు కుటుంబీకులు తెలిపారు.